
అంతరిక్షంలోని
ఆ వింతను
తెలుసుకుందామని
వాళ్ళు చేసిన
ప్రయత్నం ఫలించిందా?

కె.ఆర్.కె
మోహన్
కథ

# ది థ్రిల్లింగ్ డెత్

కృత్రిమ ఉప గ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించడం ప్రారంభం అయ్యాక ప్రపంచ స్వరూపం మారిపోయింది. వీటివల్లనే ఈనాడు మనం దేశ విదేశాలలోని ఎన్నో టెలివిజన్ కార్యక్రమాలను చూడగలుగుతున్నాం. విదేశాలలోని వారితో లోకల్ కాల్సంతా సులభంగా టెలిఫోన్లో మాట్లాడ గలుగుతున్నాం. దేశాధినేతలు, ప్రముఖులు, ఉన్నచోటు నుంచి కదలకుండా టెలివిజన్ తెరపై ముఖాలు చూసుకుంటూ, పరస్పరం సంభాషించుకుంటూ సమావేశాలు జరుపుకోవడం సాధ్యమయింది. అంతేకాదు, ఉన్నచోటినుంచే ఒప్పందాలపై సంతకాలు చేస[illegible]ని ఎలక్ట్రానిక్ మెయిల్ ద్వారా మరుక్షణం ఒకరికొకరు అందజేసుకోవడం మామూలయింది. రానున్న తుఫానులను, ఉప్పెనలను ఈ కృత్రిమ ఉపగ్రహాలు నాలుగైదు రోజులు ముందే పసిగట్టి హెచ్చరికలు ఇస్తున్నాయి. ఇందువల్ల ప్రకృతి భీభత్సాలను ఆపలేక పోయినా వాటి వల్ల కల్గే ప్రాణనష్టాలనీ కనిష్ఠస్థాయికి తీసుకురాగలగడం సాధ్యమయింది.

ఇంతేకాదు భూమిలోపల ఎంత లోలోన ఏమేరకు ఏఏ ఖనిజాలు ఉన్నదీ, జలవనరులు ఉన్నదీ కూడా ఇవి చెప్పగలవు. పంటలకు పట్టిన చీడ పీడలను చూపగలవు. మిడతల దండురాకను ముందుగానే తెలుపగలవు. ఒకే పత్రిక వివిధ నగరాల నుంచి ప్రచురితంచేసే ఎడిషన్లను ఒకేసారి అచ్చుకావడానికి దోహదం చేయగలవు. ఈ



విధంగా కృత్రిమ ఉపగ్రహాలు అనంతమైన ప్రయోజనాలను అందిస్తూ మానవునికి అడుగడుగునా అండదండగా ఉంటున్నాయి. భారతదేశం ప్రయోగించిన ''ఇన్సాట్'' ఉపగ్రహాలు బహుళార్థకసాధక మైనవే. అవి ప్రధానంగా టెలికమ్యూనికేషన్స్, టెలివిజన్, వాతావరణ పరిశీలనకు ఉద్దేశింపబడ్డాయి. అయితే ఇవన్నీ మానవ

రహిత ఉపగ్రహాలు. ఎలక్ట్రానిక్ కంట్రోల్‌తో అవి పనిచేస్తూ అమూల్యమైన సమాచారాన్ని యాంత్రికంగాఅందచేస్తాయి.

భారతదేశం ప్రయోగించిన తాజా ఉపగ్రహం ''ఇన్సాట్'' కాలపరిమితి తీరిపోబోతోంది. అందువల్ల మరో కొత్త ఉపగ్రహం పంపవలసిన అవసరం ఏర్పడింది. ఇదే సమయంలో అమెరికా కూడా అంతరిక్షంలోకి ఒక స్పేస్ లేబొరేటరీని పంపే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో శాస్త్రజ్ఞులు బాచెస్ బాచెస్‌గా వెళ్ళి నియమితకాలం అందులో ఉండి పనిచేసి తిరిగి స్పేస్ షటిల్ ద్వారా భూమికి వెళ్ళుంటారు. వారిని రిలీవ్ చేయడానికి కొత్త బాచ్ అదే షటిల్లో వస్తుంది. వనరుల కొరతవల్ల భారతదేశానికి కొత్త ఇన్సాట్‌ని పంపడానికి ఇబ్బంది ఏర్పడుతోంది. అది వీలులేనప్పుడు ఏ అమెరికానో, బ్రిటన్‌దో ఉపగ్రహాన్ని అద్దెకుతీసుకొని దాని ద్వారా తన అవసరాలు గడుపుకోవాలి. అయితే ఇదేవిధంగా వేరే దేశాలు అప్పటికే వాటిని అద్దెకుతీసుకోడానికి ఒప్పందం కుదుర్చుకుని వుంటే చాలా ఇబ్బంది అయిపోతుంది. ఇట్టి పరిస్థితుల్లో అమెరికా పంపే స్పేస్ లాబొరేటరీలో తమ శాస్త్రజ్ఞులను కూడా ఎందుకు అంతరిక్షంలోకి పంపకూడదో అన్న ఆలోచన వచ్చింది భారత్ ప్రభుత్వానికి. వెంటనే ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వంతో చర్చించడానికి ఉన్నతస్థాయి బృందం భారతదేశంలోని ఇస్రో కేంద్రానికి చెందిన ఉన్నత శ్రేణి శాస్త్రజ్ఞులను వెంటపెట్టుకుని అమెరికా బయలుదేరింది. భారతదేశంతో సంబంధాలు మెరుగుపర్చుకోవాలని ఆశిస్తున్న అమెరికా ఇందుకు సుముఖతను వ్యక్తంచేసింది. పైగా అమెరికన్ శాస్త్రజ్ఞులకు భారత శాస్త్రజ్ఞుల మీద మంచి గౌరవం ఉంది. అమెరికాలో స్థిరపడిన భారత శాస్త్రజ్ఞులు కష్టించి పనిచేసేవారు కావడం, మంచి తెలివితేటలు ప్రదర్శిస్తుండడంవల్ల వారికి ఈ అభిప్రాయం ఏర్పడింది. పైగా పేద దేశమైన భారతదేశం అంతరిక్ష రంగంలోనే కాకుండా ఇతర వైజ్ఞానిక రంగాలలో కూడా అద్భుత ప్రగతిని సాధించడం కూడా ఇందులో దోహదం చేసింది. ఫలితంగా ఇరుదేశాల ఒప్పందం సులువుగానే కుదిరింది.


ఒప్పందం ప్రకారం అమెరికాలోని నాసా కేంద్రం, భారతదేశంలోని షార్ కేంద్రం ఈ ప్రయోగాన్ని సంయుక్తంగా నిర్వహిస్తాయి. భారతదేశంనుంచి ఇద్దరు శాస్త్రజ్ఞులు అమెరికాకి చెందిన ఇద్దరు శాస్త్రజ్ఞులు ఈ స్పేస్ లేబొరేటరీలో ఉంటారు. భారత శాస్త్రజ్ఞులలో ఒకరు టెలికమ్యూనికేషన్స్ టెలివిజన్ విషయాలు చూడగా ఇంకొకరు భూగర్భవనరులు వాతావరణ విషయాలు చూస్తారు. అమెరికన్ శాస్త్రజ్ఞులలో ఒకరు సూర్యుడు సౌర మండలంలోని గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, ఉల్కలు వంటి వాటిని పరిశోధించగా వేరొకరు నక్షత్రాలు, గాలక్సీలు, బ్లాక్‌హోల్స్ వాటినుంచి వచ్చే గామా కిరణాలు వంటి ప్రసారాలను పరిశోధిస్తారు. నలుగురూ కూడా

కొన్నికొన్ని వేరే పరిశోధనలు కూడా జరుపుతారు. ఇవి ఏ ఒక్క దేశానికో పరిమితమైనవి కాకుండా మొత్తం మానవాళి ప్రయోజనాలకు సంబంధించి ఉంటాయి. ఈ నలుగురు శాస్త్రజ్ఞులు కూడా అంతరిక్షయానంలో అంతకుముందే తగిన శిక్షణ పొందిన వారై యుంటారు. ఈ పథకానికి "ఆపరేషన్ జియో" అని పేరు పెట్టారు. స్పేస్ లాబొరేటరీకి ఇండియా యు.యస్‌ల పేర్లు కలిపి "ఇండస్" అని పేరు పెట్టారు. మరో తొమ్మిదినెలల్లో అంటే వచ్చే నవంబర్‌లో ఈ ప్రయోగం జరుగుతుంది.

అమెరికాలోని 'కేప్ కెనెడీ'లో ఇండస్ ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు పూర్తిఅయ్యాయి. నవంబర్ 18వ సాయంత్రం నాలుగు గంటల ఇరవై నిమిషాల పదహారు సెకండ్లకు బ్లాస్ట్ ఆఫ్‌కు ముహూర్తం నిర్ణయించారు. అమెరికాకి చెందిన మెక్‌డోనాల్డ్, గ్రిగరీలు, భారతదేశానికి చెందిన డాక్టర్ మల్‌హోత్రా, మూర్తిలు ఇండస్‌లో వెళ్ళే శాస్త్రజ్ఞులుగా ఎంపికయ్యారు. డాక్టర్ మల్‌హోత్రా, టెలివిజన్ టెలికమ్యూనికేషన్ రంగాలలో నిష్ణాతుడు. అలాగే డాక్టర్ మూర్తి భూగర్భవనరులలోనూ, వాతావరణ శాస్త్రంలోనూ విశేషానుభవం కలిగినవాడు. వీరిరువురుకూడా ఖగోళశాస్త్రంలో అమితమైన అభిరుచి ఉంది. ఆ రంగంలో విశేష కృషి చేశారు కూడా. అమెరికన్ శాస్త్రజ్ఞులిద్దరూ వారి రంగాలలో ఎనలేని కృషిచేసి ఎన్నో కొత్త విషయాలు కనుగొన్నట్టివారు. నవంబర్ 18 వచ్చింది. ఇండస్ ప్రయోగానికి అంతా సిద్ధమైంది.

శాస్త్రవేత్తలు నలుగురూ రాకెట్ కొనభాగాన వున్న స్పేస్ లేబొరేటరీ ఇండస్‌లోకి ప్రవేశించారు.

రాకెట్ తలుపులు మూసుకున్నాయి.



ప్రయోగసమయం ఆసన్న మయింది.

భారత అమెరికా దేశాల అధినేతలూ ఇతర ప్రముఖులూ, ఎందరో శాస్త్రజ్ఞులూ కేప్ కెనెడీ కేంద్రంలోని క్లోజ్డ్ ఛాంబర్‌నుంచి ప్రయోగాన్ని ఆసక్తితో గమనిస్తున్నారు.

కౌంట్‌డౌన్ ప్రారంభమయింది.

పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, ఐదు, నాలుగు, మూడు, రెండు, ఒకటి, జీరో కాగానే విపరీతమైన శబ్దంతో క్రిందనుంచి కళ్లను బైర్లు కమ్మించే కాంతి పున్న మంటలో రాకెట్ పైకి లేచింది.

చూస్తుండగా అంతా పెద్ద త్రీస్టేజి రాకెట్ చిన్నగా మరింత చిన్నగా చివరికి బిందువుగామారి ఆ తర్వాత కనుమరుగై పోయింది. గ్రౌండ్ కంట్రోల్ లోని ఎలక్ట్రానిక్ యంత్రాలు అంతా సవ్యంగా ఉన్నట్లు తెలియజేశాయి. ఆపరేషన్ జియో ప్రయోగం విజయవంతమయింది.

* * *

రాకెట్ క్రమంగా గంటకి ఇరవై అయిదు వేల మైళ్ళ వేగం పుంజుకున్నాక ''ఇండస్'' స్థిర కక్ష్యలో ప్రవేశించింది. దీనిని భూమికి సుమారు 35000 కిలోమీటర్ల ఎత్తున పరిభ్రమించేటట్లు చేశారు. ఆ ఎత్తున ఇండస్‌వేగం భూమి వేగంతో సమంగా ఉంటుంది. అందువల్ల భూమి నుంచి గమనించేవారికి ఎప్పుడూ ఒకే స్థానంలో స్థిరంగా ఉన్నట్లనిపిస్తుంది. ఈ స్థానం భారతదేశంపైన వుండేటట్లుగా చేశారు. ఇందువల్ల మనదేశానికి అవసరమైన టెలివిజన్ టెలికమ్యూనికేషన్ ప్రసారాలు నిరాటంకంగా సాగుతాయి. అలాగే వాతావరణ పరిశోధనలూ భూగర్భ వనరుల పరిశోధనలు కూడా నిరంతరం కొనసాగుతాయి. అమెరికా శాస్త్రజ్ఞులు చేసే పరిశోధనలు అంతరిక్షానికి సంబంధించనవి కనుక వాటిని ఎక్కడనుంచి చేసినా పర్వాలేదు.

ఇండస్‌లోని శాస్త్రజ్ఞులు ప్రతిరోజూ నిర్ణీత సమయాలలో గ్రౌండ్ కంట్రోల్‌తో సంభాషిస్తునే ఉన్నారు.

ఈ కక్షలో కొన్ని ఇతర దేశాల సమాచార ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ మానవ రహితాలే. ఒకే కక్ష్యలో వేర్వేరు ఉపగ్రహాలున్నప్పుడు అవి ఎప్పుడైనా ఒకదానితో ఒకటి ఢీకొనే ప్రమాదం ఉంటుంది. అందువల్ల కక్ష్యలో ప్రవేశపెట్టేటప్పుడే ఆ ఉపగ్రహాల స్థానాన్ని చాలా జాగ్రత్తగా నిర్ణయిస్తారు. అందువల్ల ఒకే రైలు పట్టాలపై వేర్వేరు స్థానాలలో ఎన్నో రైళ్లు ప్రయాణించేటట్లు కక్ష్య ఒకటేఅయినా ఈ ఉపగ్రహాలు కూడా వేర్వేరు స్థానాలలో ఉండడంవల్ల ఒకదానితో ఒకటి గుద్దుకోవు. అనుకోని అవాంతరాలు వస్తే వాటిని ఎదుర్కొనేందుకు ఇండస్‌లో అనేక ఏర్పాట్లు చేశారు. ఏదైనా ఉల్కకాని కృత్రిమ ఉపగ్రహం కాని దానిని ఢీకొనే ప్రమాదం ఏర్పడితే వెంటనే ఆటోమాటిక్‌గా రాకెట్ పేలి ఇండస్ స్థానాన్ని మారుస్తుంది. ప్రమాదం తొలగిపోయాక మరో రాకెట్ పేలి దానిని యథాస్థానానికి తీసుకువస్తుంది. ఇకపోతే ఆ కక్ష్యలో పరిభ్రమిస్తున్న మొత్తం ఉపగ్రహాల

సంఖ్య వివరాలు ఇండస్‌లోని శాస్త్రజ్ఞులకు అందుబాటులో ఉంచారు. ఇందువల్ల పరాయి వస్తువు ఏదైనా రాడార్ స్క్రీన్‌మీద కనిపిస్తే అది కక్ష్యలో అంతకుముందు ఉన్నదో లేదో కొత్తదో తెలుసుకోడానికి వీలవుతుంది.

నాలుగురోజులు గడిచింది. ఇండస్ ప్రతిరోజూ గ్రౌండ్ కంట్రోల్‌తో సంభాషిస్తూనే ఉంది.

ఆరోజు రాడార్ స్క్రీన్‌మీద వారికి ఒక కొత్త వస్తువు కనిపించింది. అది గుండ్రంగా రూపాయి కాసంత పరిమాణంలో ఉంది. కక్ష్యలో ఉన్న గ్రహాలన్నీ వారికి తెలుసు. ఇది వాటిలోని దేదీ కాదని రూఢి అయింది. వెంటనే ఆ విషయం గ్రౌండ్ కంట్రోల్‌కి చెప్పాడు గిగరీ.

వెనువెంటనే గ్రౌండ్ కంట్రోల్ ఇన్‌చార్జి గ్రాహం గ్రీన్ దానిని కూలంకషంగా పరిశీలించమనీ దాని స్థానం పరిమాణం అంచనావేయమనీ ఆదేశించాడు. వెంటనే ఇండస్‌లో ఉన్న అమితశక్తిమంతమైన టెలిస్కోప్‌ను ఆ దిశగా తిప్పారు. లేజర్ కిరణాలను దాని మీదకి ప్రసారం చేసి అది ఎంత దూరంలో ఉందో గమనించారు. లేజర్ కిరణాలు కూడా కాంతి వేగంతో అంటే సెకనుకి మూడు లక్షల కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఈ కిరణాలు ఆ వస్తువుని తాకి తిరిగిరావడానికి పట్టిన సమయం బట్టి అది ఉన్న దూరాన్ని ఖచ్చితంగా లెక్క గట్టవచ్చు. వారు కనుగొన్న విషయాలు విభ్రాంతిని కలిగించాయి. ఆ విషయాన్ని వెంటనే గ్రౌండ్ కంట్రోల్ తెలియజేశారు.

"దిసీజ్ ఇండస్ మెక్‌డోనాల్డ్ స్పీకింగ్"

"యస్ దిసీజ్ గ్రాహం గ్రీన్ ఎనీథింగ్ స్పెషల్".

"యస్ ప్లీజ్ ఎవిరిథింగ్ స్పెషల్ అన్నీ ప్రత్యేకంగా ఉన్నాయి.

అది ఇక్కడనుంచి ఐదు వందల మైళ్ల ఎత్తున ఉంది. గంటకి ముప్పది వేల మైళ్ళ వేగంతో భూమి చుట్టూ తిరుగుతోంది. దాని ఆకారం ఎవరో చేసినట్లుగా పూర్తిగా గుండ్రంగా ఉంది. వ్యాసం వంద అడుగులుంది".

"స్ట్రేంజి చాలా విచిత్రంగా ఉందే! అంత పెద్దగా ఉందంటే అది కృత్రిమ

## భర్త వయసు



సినీనటి సౌందర్య లక్ష్మిని ఇంటర్‌వ్యూ చేస్తున్నాడు విలేకరి.

"మీరు గత పదేళ్లుగా మీ భర్త వయసెంత అని అడిగితే ముప్పయి అని చెబుతున్నారు... ఎందుకలా?" అడిగాడు విలేకరి.

"నన్నేం చెయ్యమంటారు. నేనెప్పుడు కొత్తగా పెళ్లి చేసుకున్నా నాకు ముప్పయి ఏళ్ల భర్తే దొరుకుతున్నాడు" చెప్పింది సౌందర్యలక్ష్మి.

—ఎస్. వెంకట శివయ్య (గుంటూరు)

ఉపగ్రహం కావడానికి వీలులేదు పైగా ఆ యెత్తున ఏ దేశపు ఉపగ్రహాలు కూడా పరిభ్రమించడంలేదు. ఇట్ మస్ట్ బి ఎ మిటియోర్''.

''మీరన్నట్టు అది ఉల్క అనుకోడానికి వీలులేకుండా ఉంది. సాధారణంగా ఉల్కలు ఒక ఆకారం అంటూ లేకుండా అడ్డదిడ్డంగా నానా రూపాలలో ఉంటాయి. అవన్నీ ప్రధానంగా శిలలు. అందువల్ల వాటికి గుండ్రని ఆకారం ఉండదు''.

''ఒక పెద్ద ఉల్క భూమ్యాకర్షణ శక్తి ప్రభావంవల్ల దానికి చంద్రుని లాగా ఉపగ్రహంగా మారిపోయిందనుకుందాం. ఆ ఉల్కలో మెత్తని వదులైన మట్టి వంటి పదార్థం ఉంటే భూమి ఆకర్షణ శక్తివల్ల గోళంగా మారొచ్చు!''.

''కొన్ని వందలకోట్ల సంవత్సరాల నుంచీ అంగారకుని చుట్టూ డెయిమోస్, ఫోబోస్ ఉపగ్రహాలు పరిభ్రమిస్తున్నాయి. నలభై మైళ్ళలోను వ్యాసం వున్న ఇవి ఇప్పటికీ గుండ్రని ఆకారం పొందనేలేదు. ఇవి బంగళా దుంప ఆకారంలో ఉంటాయి. అటువంటిది. ఈ చిన్న ఉల్క ఇంతటి పెర్‌ఫెక్ట్ గ్లోబ్‌గా అవగలుగుతుంది! పైగా లేజర్ కిరణాలద్వారా తెలిసిన దాని ప్రకారం, దాని పదార్థం గట్టిగా లోహంలాగా ఉంది. మట్టి వంటి వదులు పదార్థం ఏమీలేదు.

''అంటే మీ ఉద్దేశ ప్రకారం అది కృత్రిమ ఉపగ్రహమనా?''

''అనే నా అనుమానం''

''ఇంపాజిబుల్ ఇప్పటివరకూ వంద అడుగుల వ్యాసం వున్న పెద్ద కృత్రిమ ఉపగ్రహాన్ని ఏ దేశమూ తయారుచేయలేదు''

''కాని ఇతరులెవరేనా చేసి ఉండొచ్చుగా!''

''మీ ఉద్దేశం ఇతర గోళాలకి చెందిన బుద్ధి జీవులు చేశారనుకోను''.

''ఇటీజ్ క్వైట్ పాజిబుల్''

''ఫెంటాస్టిక్ వాన్సెన్స్—సైన్స్ ఫిక్షన్ చదివి చదివి మీ అందరి బుర్రలూ ఇలా అయిపోయాయి. ఎనీవే ఇట్ రిక్వైర్స్ క్లోజర్ అబ్జర్వేషన్''

''అదే మేమూ అనుకుంటున్నాం. దానిని నిశితంగా పరిశీలించడం అవసరం. ఆ ఉపగ్రహం గంటకి ముప్ఫయివేల మైళ్ళ వేగంతో తిరుగుతోంది. ఇండస్ ఇరవై అయిదువేల మైళ్ళవేగంతో తిరుగుతుంది. అందువల్ల ఆరురోజుల్లో అదే మాకు నియరెస్ట్ పాయింట్‌కి వస్తుంది. అప్పుడు మీరు అనుమతిస్తే ఇండస్ దాని సమీపంలోకి తీసుకుపోయి డాకింగ్ దానిమీద దిగి పరిశోధిస్తాం. ఇండస్ వేగాన్ని రెగ్యులేట్ చేసి దాన్ని పాయింట్ మారణంగా చేసి దాని ప్రోగ్రామ్ కేమీ భంగం రాకుండా చూస్తాం'' అన్నాడు గ్రిగరీ.

''ఓకే ఈ విషయం మీటింగ్‌లో పెట్టి అక్కడ తీసుకొన్న నిర్ణయం రేపుచెప్తాను'' అన్నాడు గ్రహం గ్రీన్.

ఆ రోజు ఎమర్జెన్సీ మీటింగ్ కాల్ ఫర్ చేసి ఈ విషయాన్ని చర్చకి పెట్టారు ఆయన. విషయం చాలా ఆసక్తి రేకెత్తించడంతో దాని రహస్యం ఏమిటో

తెలుసుకోవాలన్న కోరిక అందరిలోనూ కలిగింది. ఆ వింత వస్తువును దానిమీద దిగి పరిశీలించడానికి ఏకగ్రీవంగా ఆమోదించారు.

అది ఇతర బుద్ధిజీవులున్న లోకంనుంచి వచ్చి ఉండవచ్చునన్న అనుమానం ఎవరికీ రాలేదు. ఎందుకంటే ఇతర నక్షత్ర మండలాలలో బుద్ధిజీవులు ఉండవచ్చుననే విషయంలో సందేహం ఎవరికీ లేకపోయినా వారు భూమికి వచ్చి ఉంటారని ఎవరూ అనుకోలేదు. ఎందుకంటే మనకి అత్యంత సమీపంలో ఉన్న నక్షత్రం అల్ఫాసెంటేరీ నుంచి కాంతి భూమిని జేరడానికే నాలుగు సంవత్సరాలు పడ్తుంది. అంటే సెకనుకి మూడులక్షల కిలోమీటర్ల వేగం ప్రయాణం చేసినా నాలుగు సంవత్సరాలు పడ్తుంది. అందువల్ల ఇది అసంభవం. ఎంత ఎక్కువ వేగంగా ప్రయాణం చేసినా ఎంతటి జీవిత కాలాలూ చాలవు. అందువల్ల ఎప్పటికైనా ఇతర నక్షత్ర మండల వాసులతో సంబంధాలు ఏర్పడాలంటే అది కేవలం రేడియో సందేశాలుగానో ఇంకా గొప్పగా అభివృద్ధి చెందితే టివి ప్రసారాలుగానో ఉండగలవు కాని భౌతికంగా రాకపోకలు సాధ్యం కావు. భాష తెలియని రేడియో సందేశాలవల్ల ప్రయోజనం ఉండదు కూడాను. అంతటి దూరాలన్నీ టివి ప్రసారాలు పంపగల అవకాశం కనుచూపు మేరలోలేదు. ఇటువంటి పరిస్థితులలో ఆ వింతవస్తువు పరలోకవాసులై ఉండవచ్చునన్న అనుమానం ఎవరికీ రాలేదు.

మర్నాడు సందేశంలో గ్రిగరీ ప్రపోజల్‌కి ఆమోదం లభించిన విషయం తెలియజేశాడు గ్రాహంగ్రీవ్.

ఇండస్‌లోనున్న నలుగురు శాస్త్రజ్ఞులకీ ఆ వింత వస్తువును నిశితంగా పరిశీలించాలన్న ఉత్సాహం ఉరకలు వేస్తోంది.

మరోనాలుగు రోజులకి ఆ వింత వస్తువు ఇండస్‌కి బాగా సమీపానికి వస్తుంది. అప్పుడు ఇండస్ కంట్రోల్ మెక్‌డోనాల్డ్‌కి అప్పచెప్పి మిగిలిన ముగ్గురూ దానిమీద దిగాలనుకున్నారు. దానిని నిశితంగా



## ఇల్లాలుగానే ఉంటాం

మనదేశంలో ఒకప్పుడు స్త్రీలు గడప దాటేవారు కాదు! అలాటిది ఈనాడు... స్త్రీ సాధించలేనిదంటూ ఏమీలేదు! జపాన్ ప్రభుత్వం 20 నుంచి 59 సంవత్సరాల వయసు మధ్యగల 2,341 మంది స్త్రీలను ఈ విషయంమీద ఈ మధ్యనే ఇంటర్వ్యూ చేసింది.
వారిలో 63 శాతం మీద 'ఇంటిపట్టున ఇల్లాలిగా ఉండడమే హాయి' అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అలాగే విడాకుల విషయంలో కూడా 52 శాతం మంది స్త్రీలు అనాసక్తి కనబర్చారు. అంతేకాదు! వివాహంపట్ల జపాన్ స్త్రీలకు చాలా మంచి అభిప్రాయం ఉన్నట్లు ఆ సర్వేలో తేటతెల్లమైంది!

—జూపిటర్.

పరిశోధించి తిరిగి ఇండస్‌లోకి వచ్చేయాలి. ఇదంతా త్వరత్వరగా జరగాలి. లేకుంటే భారతదేశానికి నిత్యమూ జరిగే ప్రసారానికి అంతరాయం ఏర్పడుతుంది. అందుకే అవసరమైతే కొన్నిగంటలపాటు ఈ ప్రసారాలు నిలుపు చేస్తామని ముందుగ్గానే హెచ్చరిక పంపారు. కంప్యూటర్‌కి పూర్తి ఫీడింగ్ ఇచ్చేసి ప్రోగ్రాం అప్పచెప్పారు. అంతా ఆటో కంట్రోలే. నిజానికి మెక్‌డోనాల్డ్ కూడా వారితో ఆ వస్తువు మీదకు వెళ్లినా ఏమీకాదు. ఇండస్ దాని పని అది చేసుకుంటూ పోతుంది. సమయానికి వచ్చి వారిని ఎక్కించుకుంటుంది. కాని అనుకోని అవాంతరాలేవేనా వస్తే ఆ విషయం భూకేంద్రానికి చెప్పేవారెవరైనా ఉండాలి. అందుకు మెక్‌డోనాల్డ్‌ని ఇండస్‌లోనే ఉంచదలుచుకున్నారు. ఆ వస్తువులు అంతటి ఆసక్తికరమైన విశేషాలు ఏమైనా వుంటే వారు వచ్చాక అతన్ని దాని మీదకు పంపవచ్చు.

నాలుగోరోజు వచ్చింది.

ఆ వస్తువు అతి సమీప స్థానానికి రాగానే రాకెట్ వేపు ఇండస్‌ను దానికి దగ్గరగా తీసుకువెళ్ళారు. ఆ సమయంలో రెండూ ఒకేవేగంతో ప్రయాణించేట్లు ఇండస్ వేగాన్ని క్రమబద్ధం చేశారు.

క్రింద ఆ వింతగోళం ఉంది. పైన కొద్ది గజాల ఎత్తున ఇండస్ ఎగురుతోంది. ఇండస్‌లోపల తలుపులు తెరుచుకున్నాయి. మల్హోత్రా, మూర్తి, గ్రిగరీలు వరండావంటి దానిలోకి స్పేస్ దుస్తులు ధరించివచ్చారు. వారు రాగానే ఆ తలుపులు మూసుకున్నాయి. ఆ తర్వాత బయట తలుపులు తెరుచుకున్నాయి. ఒక గట్టితాడును ఇండస్ కొక్కేనికి బిగించారు. రెండోవైపు లంగర్‌వంటి బరువైన ఇనుప వస్తువునుకట్టి ఆ గోళం మీదికి వదిలారు. ఆ త్రాడుని పట్టుకుని క్రిందకి పాకుతూ ఒక్కొక్కరే గోళం మీదికి దిగారు. వారు ఊహించినట్లు అది కృత్రిమ ఉపగ్రహమే. ఉల్కకాదు. చాలా గట్టిలోహంతో చేయబడి ఉంది. అది ఇనుము మాత్రం కాదు. ఇరిడియం మరింకేవో కలిసిన మిశ్రమ లోహం కనిపిస్తోంది. దానిపైన సగభాగంలో అర్చివలె ఉంది. మొత్తం గోళంపైన అన్ని వైపులా ఇటుకల ఆకారంలో ఏవో ఉన్నాయి. వాటిలో నుంచి తీగలు లోనికి పోతున్నాయి. వాటిని చూసి "ఇవి సోలార్ సెల్స్‌లా ఉన్నాయి. ఇవి సూర్యకిరణాలను విద్యుత్తుగా మార్చి ఈ నౌక నడవడానికి ఉపయోగించి ఉండవచ్చు" అన్నాడు గ్రిగరీ. ఆ అర్చివంటిదాని , దగ్గరకూ వెళ్ళేసరికి లోనికి, వెళ్ళడానికి నడవ కనిపించింది. ముగ్గురూ అక్కడే ఆగిపోయారు. లోనికి వెళ్ళడమా మానడమా అన్న ఆలోచనలో పడిపోయారు.

"లోపల ఇతర లోకాలకు చెందిన బుద్ధి జీవులున్నారేమో? లోనికి వెళ్తే ఏమి ప్రమాదం వస్తుందో" అన్నాడు డాక్టర్ మూర్తి.

"అంతటి బుద్ధి జీవులు లోపల ఉండివుంటే ఈపాటికి మన రాకను గ్రహించే ఉండాలి. వెంటనే మనం

రాకుండా నిరోధించడమో వస్తే ఎదుర్కోవడమో లేదా మర్యాదగా ఆహ్వానించడమో చేసుండాలి. ఇదే మీలేదంటే ఇది వదిలేసిన అంతరిక్ష నౌక అనిపిస్తుంది'' అన్నాడు మల్‌హోత్రా.

''కరెక్టు. ఇది డిఫినెట్‌గా ఎక్స్‌ట్రా టెర్రెస్ట్రియల్ సివిలిజేషన్‌కి చెందిన నౌక కాకపోతే ఎందుకనో దీనిని వదిలేశారు. అదీ కాక పోతేవాళ్ళు లోపల మరణించి ఉండాలి. లోపలకి వెళ్తే తెలుస్తుంది.'' అన్నాడు గ్రీగర్.


ముగ్గురూ నెమ్మదిగా శబ్దం చేయకుండా పిల్లిలా నడుస్తు లోనికి వెళ్ళారు. లోన ఏ జీవి కనిపించలేదు. అయితే నూరు అడుగుల వ్యాసం వున్న గోళం కావడంతో లోపల ఒక పెద్ద ఇల్లల్లే ఉంది. వాళ్ళకి వెనక వైపున పెద్ద గది ఉంది. దానికి ఏదో పదార్థంతో చేసిన తలుపులు ఉన్నాయి. ఆ గదిలో వింత ఆకరాల్లో ఉన్న మంచాలున్నాయి. వాటిపైన అతి మృదువైన పరుపులు మెత్తలు ఉన్నాయి. అది ఏ రకమైన దూదో ఏదైనా కృత్రిమ పదార్థమో తెలియదు. అంటే ఈ గోళంలో కొందరు చాలా కాలం ఉన్నారన్నమాట.

అక్కడి నుంచి ఎదుటి వైపు వెళ్లారు. అక్కడ రకరకాల యంత్రాలు కనిపిస్తున్నాయి. వాటిమీద పరిచయంలేని అంకెలు గుర్తులు కనిపిస్తున్నాయి. అవన్నీ మన విమానాల్లో ఉండేరకరకాల మీటర్లు వంటివి.

లోపల స్ఫటికాల వంటి గోళాలు ఎన్నో ఉన్నాయి. అవి గాజువి మాత్రం కాదు. వాటి పదార్థమేదో తెలియదు. కాని వాటిలోంచి మంచి కాంతి వస్తూలోపల అంతా వెలుగును నింపుతోంది.

''బయట పలకల వలె ఉన్నవి మనం అనుకున్నట్లు సోలార్ సెల్స్ అవి ఉత్పత్తి చేసిన విద్యుత్తు మూలంగా ఇవి వెలుగుతున్నాయి. ఈ అంతరిక్షనౌక ప్రయాణానికి కావలసిన శక్తిని కూడా అవే సమకూర్చి ఉండవచ్చు'' అన్నాడు గ్రీగర్.

లోపల ఏ ప్రమాదమూలేదని రూఢి



అయ్యాక అక్కడి వింతలు మెక్‌డోనాల్డ్‌కి కూడా చూపించాలను కొన్నారు.

గ్రిగరీ బయటకు వచ్చి చేతులూపుతూ లోపికి రావసిందిగా సంజ్ఞలు చేశాడు. అది చూసి మెక్‌డోనాల్డ్ ఇండక్స్‌ని కంప్యూటర్‌కి అప్పచెప్పి ఆ త్రాడునుంచి పాకుతూ క్రిందికి దిగాడు. వచ్చే ముందు త్వరత్వరగా కాగితం మీద ఒక నోట్‌రాసి కంప్యూటర్ దగ్గర ఉంచాడు.

గ్రిగర్ మెక్ డోనాల్డ్ గోళం లోపలికి వచ్చారు.

మెక్‌డోనాల్డ్‌ని ఇంతకు ముందు తాము చూసిన లివింగ్ రూంలోకి తీసుకువెళ్లారు. అక్కడ అతను నిశితంగా పరీక్షిస్తుంటే గోడకి ఒక షెల్ఫ్ లాంటిది ఉన్నట్లు కనుగొన్నాడు. దానిని తెరిచి చూస్తే లోపల అరలో ప్లాస్టిక్ వంటి పదార్ధంతో చేసిన సీసాల్లో ఏదో ద్రవం కనిపించింది. వాటి ప్రక్కన అటువంటి డబ్బాలలో ఏదో మెత్తని పదార్ధం ఉంది.

ఆ ద్రవ్యాన్ని కొంచెం నోట్లో వేసుకున్నాడు మల్‌హోత్రా.

''ఊఁ ఇదిస్వచ్ఛమైన నీరు'' అని ఆ పదార్థాన్ని కొంచెం నాలిక్కి రాసుకున్నాడు.

''ఇది ఆహారం అన్నమాట. చాలా రుచిగా ఉంది. దేంతో చేశారో! ఇదేమిటి ఈ కాస్తకే పొట్ట ఉబ్బిపోతోంది. అబ్బ బుక్తాయాసంగా ఉంది'' అన్నాడు పొట్ట పవ రించుకుంటూ.

''ఇది కండెన్స్‌డ్ ఫుడ్'' అన్నమాట ఈ లెక్కన ఇందులో ఉన్నది ఎన్నిసంవత్సరాలకి సరిపోతుందో సుదీర్ఘ అంతరిక్షయాత్రలకోసం చేస్తున్న ఏర్పాట్లన్నమాట'' అన్నాడు గ్రిగరీ.

''ఈ లెక్కన ఈ అంతరిక్షయాత్రికులెవరో భూమికి వచ్చి వీటిని తమతో తెచ్చారని అనిపిస్తోంది. మరి వీరు పరలోకం నుంచి వచ్చిన వారా? భూమి మీద నుంచేవచ్చిన వారా? ఈ ఉపగ్రహం భూమి చుట్టూ తిరుగుతుండడం దీనిలో భూమికి సంబంధించిన ఆహారం నీరు ఉండడంతో ఈ అనుమానం వస్తోంది'' అన్నాడు మూర్తి.

''భూమి మీద స్పేస్‌సైన్స్ డెవలప్ అయి అరశతాబ్దం కూడా కాలేదు'' అని గుర్తుచేశాడు మల్‌హోత్రా.

''కైైట్ ట్రూ. కానీ గతంలో భూమి మీద అట్లాంటిస్, లెమూరియో, గోండ్వానా లాండ్ వంటి ఖండాలు ఉండేవి. వీటి మీద చాలాగొప్ప నాకరికత ఉండేదట. ఈ ఖండాలన్నీ తర్వాత సముద్రంలో మునిగిపోయాయి. ఈ నాగరిక జీవులు వీటిని తయారుచేశారేమో ఎందుకంటే ఒక నక్షత్ర మండలంనుంచి మరోదానికి భౌతికంగా రావడం అసంభవం. ఈ ఉపగ్రహం ఇప్పటిది కాదు. అందువల్ల ఈ అనుమానం వస్తోంది'' అన్నాడు మెక్‌డోనాల్డ్.

''మరి ఆ యాత్రికులేమైనట్లు! దీనిని ఎందుకు వదిలేసినట్లు! పోనీ చనిపోయారనుకుంటే ఆ శవాలేమైయ్యాయి! అవంతట అవే బయటికి పోలేవు కదా. పోనీ కుళ్లి పోయావ

మట్టుంటే కనీసం ఎముకలయినా ఉండాలి కదా!'' అన్నాడు మూర్తి.

''ఇన్ని వేల సంవత్సరాలైనా నీరూ ఆహారం చెడకుండా ఉంచగలిగినవారు అలాదిక్కులేని చావు చచ్చి ఉంటారనుకోను. వాళ్ళు కావాలనే దీనిని వదిలేసి వెళ్ళిఉండాలి. ఒకవేళ ఇదిచెడిపోతే దీన్ని ఇలాగే వారు వచ్చిన దానికి గుర్తుగా వదిలేసి మరో నౌకలో వెళ్ళి పోయారేమో!'' అన్నాడు గ్రిగరీ

''అదే సబబనిపిస్తోంది'' అన్నాడు మల్హోత్ర.

ఆ తర్వాత తిరిగి వారు ఆ గోళాన్ని పరిశీలించడం మొదలుపెట్టారు.

గోళానికి అడుగు భాగానికి వెళ్ళేందుకు [illegible]ట్లున్నాయి. వాటి మీంచి కిందికి వెళ్తే మరో గది వచ్చింది. అందులోనూ ఏవేవో యంత్రాలున్నాయి. ఒకచోట కంప్యూటర్ వంటి ఆకారంలో ఒక యంత్రం కనిపించింది. దాని ప్రక్కన ఒక పీడీవంటిది ఉంది.


అంతలో ''లుక్ ఎట్ దేర్'' అంటూ ఆ యంత్రంవెనక గోడమీద వున్నఒక చిత్రాన్ని చూపించాడు గ్రిగరీ.

అందులో విశ్వరూపం ఉంది. ఆ చిత్రానికీ ఇప్పటి విశ్వరూప చిత్రానికీ కొంత తేడా వున్న అందులో ప్రధాన నక్షత్రాలని గుర్తించడం సాధ్యమవుతోంది. ఆల్ఫా సెంటరీ నక్షత్రం చుట్టూ పన్నెండు చిన్న చుక్కలు ఉన్నాయి. అందులో ఐదు దాని చుట్టూ సున్న గీయబడి ఉంది. ఆ తర్వాత సూర్యుడు, దాని చుట్టూ పది చక్రాలూ ఉన్నాయి. మూడో చుక్క చుట్టూ వలయం గీసిఉంది. ఆల్ఫా సెంట్‌రీ మంచి సూర్యునివైపుగా గీత గీసి ఉంది.

''హేట్సాఫ్ టుదెమ్. తాము ఎవరో, ఎంత చక్కగా చెప్పారు! ఆల్ఫా సెంట్‌రీకి పన్నెండు గ్రహాలున్నాయన్న మాట వాటిలో ఐదవ దాని మంచి వీరు వచ్చారు'' అన్నాడు మెక్‌డోవాల్డ్.

మరి సూర్యుని చుట్టూ పది

## లైన్ కట్



భర్తతో ట్రంక్‌కాల్ మాట్లాడుతోంది కామేశ్వరి. ఇంతలో ఆపరేటర్ లైన్ కట్ చేసేశాడు.

''అదేమిటయ్యా మధ్యలోనే లైన్ కట్ చేసేశావు'' అడిగింది కామేశ్వరి.

''అమ్మా! అటు వైపునుండి గత రెండు నిముషాలుగా వే... వే... వే... అనే అక్షరం తప్పితే మరోటి వినబడ్డంలేదు. మాట్లాడ్డం అయిపోయిందేమో అనుకున్నాను'' చెప్పాడు ఆపరేటర్.

''అది అయిపోవడం కాదుగానీ.. మా ఆయనకి కాస్త నత్తి అంతే'' చెప్పింది కామేశ్వరి.

—ఎస్.వి.ఆర్ ప్రసాద్ (విజయవాడ)

ముక్కలు పెట్టారు! సూర్యునికుంది తొమ్మిది గ్రహాలేగా!" అన్నాడు మూర్తి నముగుతూ.

"సూర్యునికి పదో గ్రహం ప్లూటోకి ఆవల వందలకోట్ల మైళ్ళ దూరాన ఉందని ఎప్పటినుంచో శాస్త్రజ్ఞులు అనుమానిస్తున్నారు. అది ఉన్నదని ఇటీవల పరోక్షంగా ధృవపడింది కూడా. ఈవిషయం పేపర్లన్నీ ప్రముఖంగా ప్రచురించాయి కూడా అని గుర్తుచేశాడు గ్రిగరీ.

"మరి ఆల్ఫా సెంటారీ నుంచి ఎలా రాగలిగారో!" మల్హోత్రా ఆశ్చర్యంగా అన్నాడు.

'ఇటు చూడండి ఇక్కడేదో చిత్రం ఉంది" అంటూకొంచెం దూరంలో గోడపైనున్న మరో చిత్రాన్ని చూపించాడు మూర్తి.

"అందులో వింత ఆకారాల్లో ఇద్దరున్నారు. ఆ ఆకారాలు చిన్నవిగా ఉండడంతో వాటిలో వివరాలు స్పష్టంగా తెలియడంలేదు. క్లాసులో టీచర్ మనిషి బొమ్మ వేయాలంటే ఒక సున్నా, ఐదు గీతలతో ఈ విధంగా వేసేస్తాడు. అందులో అవయవాలేవీ వివరంగా కనిపించకపోయినా అది మనిషిదని గుర్తుపట్టేస్తాం. అలాగే ఈ బొమ్మలో కూడా తక్కువ గీతలతో ఏదోరూపాలు గీశారు. వాటి వివరాలు తెలియక పోయినా అవి పరలోక వాసులని తెలుస్తోంది. ఆ ఆకారాల క్రింది భాగంలో తిరిగి ఆల్ఫాసెంటరీ నక్షత్రం దాని పన్నెండు గ్రహాలు వాటిలో ఐదో గ్రహం చుట్టూ మళ్ళీ వలయం ఉన్నాయి. ఆ చిత్రానికి ఎదుటివైపున కొంచెం దూరంలో సూర్యుడు, పది గ్రహాలు, మూడో గ్రహం (భూమి) చుట్టూ వలయం ఉన్నాయి. వీటిపై భాగంలో మళ్ళీ అవే ఆకారాలున్నాయి. ఈ రెండింటికీ నడుమ బ్రహ్మాండమైన కాంతి పుంజం ఉంది.

ఆ చిత్రం చూసి ఆశ్చర్యంతో కొయ్యబారి పోయారు.

తేరుకున్నాక పెంటొప్టిక్ ఇప్పుడర్థమైంది. వీరు కాంతిగా మారి భూమికి వచ్చి తిరిగి సొంత రూపాలు పొందారు" అన్నాడు మల్హోత్రా.

"ఒక్స్ అబ్సర్డ్" అన్నాడు మెక్‌డోనాల్డ్.

"వై? ఐన్‌స్టీన్ సిద్ధాంతం ప్రకారం పదార్థం కాంతిగానూ, కాంతి పదార్థంగానూ మారగలదు గదా! రేడియోలో మాట్లాడిన మాటలు ఎలక్ట్రోమాగ్నెటిక్ వేవ్స్‌గా మారి ఆ వేవ్స్ మొదటి మాటలుగా మారడంలేదా! అలాగే వీరు తమ శరీరాల్ని అంతరిక్ష నౌకల్నీ అన్నింటినీ కాంతిగా మార్చుకొని, ఆ కాంతి తిరిగి శరీరాలు గాను [illegible]అంతరిక్షనౌకలుగానూ అయ్యే ప్రక్రియను సాధించి ఉండొచ్చు. ఆటో కంట్రోల్ ద్వారానన్నీ ఆయా సమయాలలో అయ్యేట్లు చేసి ఉండొచ్చు" అని విశదీకరించాడు గ్రిగరీ.

"ప్రాబబ్లీ" అన్నాడు మెక్‌డోనాల్డ్ బుర్ర గోక్కుంటూ.

"వన్‌మోర్ థింగ్" ఇక్కడ వున్న విశ్వరూపం చిత్రానికీ ఇప్పుడు మనం

చూస్తున్న విశ్వరూపానికే తేడా ఉంది. నక్షత్రాలు, గాలక్సీలు— ఇవన్నీ ఒక దానినుంచి ఒకటి అమిత వేగంతో పారిపోతూ విశ్వం విస్తరిస్తోంది.

అయితే నక్షత్రాలు మనకి అనంత దూరంలో ఉన్నాయి కనుక స్వల్పకాలంలో వాటి మధ్య పెరుగుతున్న దూరాన్ని మనం గమనించలేం. అదే వేలు, లక్షలు సంవత్సరాలైతే ఆ మార్పుని గుర్తించవచ్చు. ఇప్పుడు కనిపిస్తున్న ఈ విశ్వరూపం నా అంచనా ప్రకారం కనీసం యాభైవేల సంవత్సరాలది. ఈ చిత్రాన్ని మనం మాగ్నిఫై చేస్తూ పోతే ఒక స్టేజిలో మన ప్రస్తుత విశ్వరూపం వస్తుంది అన్నాడు మెక్డొనాల్డ్.

మై గాడ్! అంటే ఈ అంతరిక్ష నౌక ఎన్ని వేల సంవత్సరాలనాటిదా! అప్పటినుంచి ఇది చెక్కుచెదరకుండా దీనిలోని పదార్థాలు కూడా చెడిపోకుండా ఇంకా ఉందా!' అన్నాడు మల్హోత్రా ఆశ్చర్యంతో.

''నో వండర్. అది వారు సాధించిన సాంకేతిక ప్రగతికి తార్కాణం'' అన్నాడు మెక్డోనాల్డ్.

''మన అమెరికన్లు'' ''వాయేజర్'' అంతరిక్ష నౌకను గ్రహాలసమీపం నుంచి సౌర మండలం దాటి పోయేటట్లుగా పంపినప్పుడు అందులో మన ఉనికిని తెలిపే చిత్రాన్ని స్త్రీ పురుషుల చిత్రాల్ని అందులో ఉంచారు. అవే ఇప్పుడు సౌర మండలం దాటి నక్షత్రం మండలాల వైపుకు వెళ్తోంది. ఎప్పటికైనా అది పరలోక వాసుల కంటబడితే వారికి మన ఉనికి తెలుస్తుంది'' అన్నాడు గ్రిగరీ.

ఇంకా ఆ గదిలోఏముందోనని అన్వేషిస్తున్న మూర్తికి ఒక స్విచ్ వంటిది కనిపించింది. దానిని నొక్కగానే వింతవింత శబ్దాలు వినిపించసాగాయి. అవిఏవో భాషా పదాలుగా అనిపిస్తున్నాయి. కొంచెం సేపటికి అవి ఆగిపోయాయి. బహుశా టేప్ రికార్డర్ వంటి అరేంజిమెంట్ ఏమన్నా ఉందేమో!''

''ఇవన్నీ చూస్తే వారి ఉనికిని భూవాసులకు తెలియచేయాలనే



## భర్తను నరికిన భార్య

డబ్బుకోసం హత్య చేశారంటే అర్థం ఉందికానీ మరీ 'వికెవ్' కోసం హత్య అంటే ఆశ్చర్యంగా లేదూ! అందునా భార్య భర్తను చంపడం!! ఇంఫాల్ కు చెందిన నాగ్ షోప్ స్వామి అనే 24 సంవత్సరాల యువకుడు తన భార్య..'వికెవ్'ను ఆమె పుట్టింటికి పంపడంతో ఆగ్రహం చెందాడు. ఆ 'వికెవ్'ను అడిగి వెనుకకు తీసికొని రమ్మని భార్యను ఆదేశించాడట! అందుకామె నిరాకరించింది. దాంతో కోపం వచ్చిన భర్త ఆమెను కొట్టడం మొదలుపెట్టాడు! సహించలేని భార్య ఎదురుతిరిగి ఎదురుగా ఉన్న గొడ్డలితో భర్తను నరికేసిందట! హతవిధీ... ఇదేం ప్రాతివ్రత్యమో కదా!

జూపిటర్.

ఉద్దేశంతోనే ఈ నౌకను ఇక్కడ కావాలని వదిలినట్లనిపిస్తోంది'' అన్నాడు మల్‌హోత్రా.

''ఉండండి. ఒక్కసారి ఇండస్‌లోకి వెళ్ళి ఇక్కడ చూసిన వన్నీ నోట్ రాసి మళ్ళీ వస్తాను'' అని మెక్‌డోనాల్డ్ తాడుపట్టుకుని పైకి వెళ్ళి ఇండస్‌లో ప్రవేశించాడు. లోపల తాను చూసిన వన్నీ వివరంగా రాసి ఉంచి తిరిగి వచ్చాడు.

అతను వచ్చేసరికి గ్రిగరీ '' ఈ కంప్యూటర్ లోవున్న యంత్రం పై నున్న ఈ పిడి ఏమిటి? ఇది మొత్తం మెకానిజంకి మెయిన్ స్విచ్ ఏమోననిపిస్తోంది'' అంటూ దానిని బలంగా ఒత్తేడు.

వెంటనే సముద్రం పొంగినట్లు పెద్ద శబ్దం అయింది. ఉన్నట్లుండి బ్రహ్మాండమైన కాంతి పుంజం వెలువడింది. ఆ నౌక ఆ వలుగురితో సహా కాంతిగా మారిపోయి ఆల్ఫా సెంటరీ దిశగా వెళ్ళిపోయింది.

చీమలు తేనెటీగలు ఎంతో తెలివైనవి. నాగరికత గలది. అయినా వాటిని చిన్నచూపు చూస్తూ వాటి మీద ప్రయోగాలు చేస్తాం మనం. అలాగే మనకంటే వందలరెట్లు అభివృద్ధి చెందిన ఆల్ఫా సెంటరీ బుద్ధి జీవుల దృష్టిలో మనం చీమలు తేనెటీగలువంటి వాళ్ళం అందుకే మనల్నివారు నేర్పుగా వాళ్ల అంతరిక్షనౌకలో బంధించి ప్రయోగాలకోసం తమ లోకానికి తీసుకుపోయారు.

ఆ బ్రహ్మాండమైన కాంతిపుంజం భూమి మీద కంటికి స్పష్టంగా కనిపించింది. ఒక కొత్త సూపర్‌నోవా బద్దలైనట్లుగా భూమి అంతా ధగద్ధగాయమానంగా కాంతులీనాయి. నక్షత్రాలు బ్రహ్మాండంగా పెరిగిపోయి చివరికి పేలి పోతాయి. అప్పుడు పట్టపగలు కూడా కళ్ళుజిగేల్ మని పించగల కాంతి వస్తుంది. వీటిని సూపర్ నోవాలు అంటారు. అయితే అవి అరుదుగా జరుగుతుంటాయి.

ఆ కాంతిని చూడగానే గ్రౌండ్ కంట్రోల్ వెంటనే ఇండస్‌ని కాంటాక్ట్ చేయ ప్రయత్నించింది. కాని రెస్పాన్స్ రాకపోవడంతో ఏదో జరిగిందనుకుని రెస్క్యూటీంతో స్పేస్ షటిల్‌ని పంపింది. వారికి మెక్‌డోనాల్డ్ రాసిన నోట్స్ కనిపించాయి. మొదటి నోట్‌లో ''మేం గమనించింది పరలోక వాసుల అంతరిక్షనౌక అని రూఢి అయింది. నా మిత్రులు దానిని చూసి నన్నుకూడా రమ్మనమనడంతో వెళ్తున్నాను. అయితే తెలియని ప్రమాదం ఏమైనా పొంచి ఉందేమో తెలియదు. అందువల్లనే ఈ నోట్ ఉంచుతున్నాను'' అని ఉంది.

రెండోనోట్‌లో ఇంతకు ముందు ఒక నోట్ రాశాను. ఇపుడు మళ్ళీ వచ్చి ఈ నోట్ రాస్తున్నాను. అక్కడ నేను చూసినవన్నీ దిగువన వివరంగా రాస్తున్నాను. ప్రమాదం ఏ స్టేజిలో ముంచుకుస్తుందో తెలియదు. అందువల్ల మధ్య మధ్య ఇలా వచ్చి అప్పటివరకూ చూసి ఇలా రాయాలనుకున్నాను. అంతటి బుద్ధిజీవులు ఆ నౌకని కావాలని ఊరికే వదిలేశారని అనిపించడంలేదు. భూ వాసులు కూడా అంతరిక్ష శాస్త్రం అభివృద్ధి చేసుకుని

ఇందులోకి వస్తే మమ్మల్ని పట్టి బందిలుగాచేసి వారి లోకానికి తీసుకుపోయి మామీద పరీక్షలు జరుపు తారేమో నని నా మనసులో ఎందుకో అనిపిస్తోంది. అయినా వెళ్తున్నాను. ఎందుకంటే చావు ఎప్పుడైనా తప్పదు. కాని గొప్ప థ్రిల్‌తో చావు వస్తుంటే దానిని వద్దనాలని పించడంలేదు. నేను ఊహించినది జరిగితే నక్షత్ర మండలాలలో బుద్ధిజీవుల్ని కలుసుకున్న తొలి మానవులంమేము అవుతాం. వచ్చినా బ్రతికినా తిరిగి వచ్చినా ఆ త్రిల్ వేరు అందుకే వెళ్తున్నాను. గుడ్ బైయు యు గుడ్ బైయు అవర్ ఎర్త్ మెక్ డోనాల్డ్" అనిఉంది.

*

**PARTICULARS OF OWNERSHIP IN RESPECT OF ANDHRA BHOOMI MASA PATRIKA**

**FORM IV**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Secunderabad |
| 2. Periodicity of its publication | : | Monthly |
| 3. Printer's | | |
| a) Name | : | T. Venkatram Reddy |
| b) Whether Citizen of India | : | Yes |
| c) Address | : | 8-2-703/A/63, Road No. 12, Banjara Hills, Hyderabad. |
| 4. Publisher's | | |
| a) Name | : | T. Venkatram Reddy |
| b) Whether Citizen of India | : | Yes |
| c) Address | : | 8-2-703/A/63, Road No. 12, Banjara Hills, Hyderabad. |
| 5. Editor's | | |
| a) Name | : | T. Venkatram Reddy |
| b) Whether Citizen of India | : | Yes |
| c) Address | : | 8-2-703/A/63, Road No. 12, Banjara Hills, Hyderabad. |
| 6. Names and addresses of individuals who own the newspaper and partners or share holders holding more than one per cent of the total capital | : | 1) T. Chandrasekhar Reddy, 6-3-898, Somajiguda, Hyderabad.<br>2) T. Venkatram Reddy 8-2-703/A/63, Road No. 12, Banjara Hills, Hyderabad.<br>3) T. Vinayak Ravi Reddy, 6-3-898, Somajiguda, Hyderabad. |

**I, T. VENKATRAM REDDY hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.**

**Date: 1-3-88**

**Sd/-**
**Signature of Publisher**